ప్రస్తుతం మన దగ్గరున్న ఒక వస్తువుకంటే ఇంకా సౌకర్యవంతమయిన అదే వస్తువు మార్కెట్లో లభ్యమవుతున్నప్పుడు దాన్ని ఉపయోగించటం మనకు ఆనందాన్నిస్తుందనుకుంటే, ఆ వస్తువును కొనగలిగే స్థోమత మనకున్నప్పుడు దాన్ని కొనుక్కుని ఆనందించగలగాలి. లేదంటే- ఈ వస్తువే సరిపోతుందనుకున్నప్పుడు దీనిలోని కష్టనష్టాలను భరాయిస్తూ జీవనం సాగించాలి. ఎకనామిక్స్‌లో దీన్నే 'మార్జినల్ థియరీ ఆఫ్ మార్జినల్ యుటిలిటీ' అంటారు.

★ ★ ★

# ఏక్ ఛోటీసీ లవ్‌స్టోరీ

ఎస్.సుబ్బారెడ్డి

నా పదిహేడో ఏట నేను ప్రేమలో పడబోయి బయట పడగలిగాను.

ఓరోజు- కాలేజ్‌కు వెళ్ళటానికి బస్ ఎక్కాను. విపరీతమైన రద్దీగా ఉంది బస్సు. మొదటి క్లాసు ఆబ్సెంట్ అయితే ఇక ఆ రోజంతా ఆబ్సెంట్ కిందే లెక్క.

ఆ రద్దీలోనే అరగంట సేపు ప్రయాణించి కాలేజ్ దగ్గర బస్సు దిగబోతూ వుంటే ఫుట్‌బోర్డు మీదున్న వాడెవడో చున్నీ తొక్కిపట్టడం వల్ల ముందుకు తూలి పడబోయి నిలదొక్కుకున్నాను. చేతిలోని పుస్తకాలు మాత్రం కిందపడ్డాయి.

మోకాళ్ల మీద వంగి కింద కూర్చుని పుస్తకాలు తీసుకుంటుంటే నాకంటే ముందుగా ఓ కుర్రాడు వాటిని తీసి నా చేతికిస్తూ నా వైపు చూసి చిరునవ్వు నవ్వాడు. 'థాంక్స్' చెప్పి బదులుగా నేనూ నవ్వాను.

ఆ తర్వాత రెండు రోజులుగ్గానీ తెలీలేదు- ఆ కుర్రాడు మా క్లాసబ్బాయేనని!

ఆ తర్వాత నేనెప్పుడు ఒంటరిగా కనపడ్డా నన్ను చూసి పలకరింపుగా నవ్వేవాడు. నేను మాత్రం చూసీ చూడకుండా వెళ్లిపోయే దాన్ని. అయితే- మొదటి సంవత్సరం చివర్లో నేనూహించని సంఘటన ఒకటి జరిగింది.

ఓరోజు క్లాసు ముగిసిన తర్వాత క్యాంపస్‌లో ఓ చెట్టుకింద కూర్చుని ఉన్నాను.

''ఎక్స్‌క్యూజ్‌మి'' తలతిప్పి చూశాను.

ఎదురుగా అతడు నిలబడి ఉన్నాడు. ఎలాగోలా నాతో మాటలు కలిపి 'ఐ లవ్ యూ సుమిత్రా' అంటే నేనేం చెప్పాలో ఆలోచిస్తూ ఉంటే...

''రెండ్రోజుల క్రితం క్లాసుకు రాలేకపోయాను. నీ నోట్‌బుక్ ఇవ్వగలవా?'' అన్నాడు.

'క్లాసులో ఇంకా చాలామంది అబ్బాయిలున్నారు. వెళ్లివాళ్ళని అడిగి తీసుకోండి' అని అనలేకపోయాను.



A

అడల్ట్స్ ఓన్లీ కథ!

ఇవ్వకుండా ఉండటానికి కారణాలేమీ కన్పించలేదు.

రెండ్రోజుల తర్వాత పుస్తకం తిరిగి ఇస్తూ అతడన్నాడు.

''థాంక్ యూ సుమిత్రా! నా మీద నమ్మకంతో నోట్ బుక్ ఇచ్చినందుకు చాలా థాంక్స్''

పర్లేదన్నట్టుగా నేను నవ్వాను.

''నవ్వినప్పుడు నువు చాలా అందంగా ఉంటావు సుమిత్రా'' ఏమాత్రం బిడియం లేకుండా అన్నాడు.

భూమి ఓసారి గిర్రున తిరిగినట్టనిపించింది.

తిరిగి అతడే అన్నాడు ''చాలా రోజుల నుంచీ గమనిస్తున్నాను. పసుపురంగు చుడీదార్‌లో నువ్వు చాలా అందంగా ఉంటావ్. ఆకాశం నీలం రంగు చుడీదార్‌మీద అక్కడక్కడా పూవులున్నాయి చూడూ అది కూడా నీ కాంప్లెక్షన్‌కి సరిగ్గా సూటయ్యింది. నీకు గుర్తుందో లేదో బస్సులోంచి కింద పడబోయిన రోజు కూడా నువ్వు వేసుకున్న డ్రస్ అదే. ఆ రోజు నుంచీ నేన్నిన్ను ప్రేమిస్తున్నాను''

నాక్కోపం వచ్చింది. అతడి మాటలకు నవ్వొచ్చింది. కానీ సీరియస్‌గానే చెప్పాను.

''చూడూ..నాకే డ్రస్ బావుంటుందనిగానీ, నా కలర్‌కి ఏ రంగు డ్రస్సయితే బావుంటుందనిగానీ నేనెప్పుడూ నిన్నడగలేదే. ఇదే ఫస్ట్ టైం కాబట్టి వదిలేస్తున్నా. ఇకమీదట నన్ను చూసి నవ్వటంగానీ, నాకు దగ్గరవటానికిగానీ ప్రయత్నించావో నేనేం చేస్తానో నాకే తెలీదు'' చివరి మాటను ఒత్తిపలుకుతూ అరిచాను.

అంతకోపం నాలో ఉందని అప్పటివరకూ అసలు నాకే తెలీదు.

మ్లానమైన ముఖంతో భారంగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయాడు.

నెలరోజుల తర్వాత మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నెల రోజులూ అతడు ముభావంగా ఉండటం నేను గమనిస్తూనే ఉన్నాను.

సెకండియర్‌లో మళ్లీ అతడు నా ఛాయలకు కూడా రాలేదు. బహుశా ఫస్టియర్‌లో నేనిచ్చిన వార్నింగ్‌కి భయపడి కాబోలు అనుకున్నాను. కాదని కొన్ని రోజుల తర్వాత తెలిసింది. రెండు నెలల వేసవి సెలవుల్లో అతడు తన 'ఇమెచ్యూర్ థాట్'ని వదులుకుని వ్యక్తిత్వాన్ని పెంచుకున్నాడు. తాత్కాలిక ఆనందాలకంటే కెరీర్‌ను ప్రేమించటం నేర్చుకున్నాడు. దానికి నిదర్శనం- ఆ సంవత్సరం స్టేట్ రెండో ర్యాంక్ అతడికే వచ్చింది. బిట్స్‌పిలానిలో ఇంజనీరింగ్ సీటు కూడా సంపాదించుకోగలిగాడు. కొన్నాళ్ల క్రితం నాకోసం తిరిగిన వ్యక్తి ఆ తర్వాత నన్నసలు పట్టించుకోవటమే మానేసినప్పుడు నా ఇగో దెబ్బతింది. బాధనిపించి కొన్నాళ్లు ఆ విషయం గురించి ఆలోచించిన మాట నిజమే కానీ బియ్యే సోషియాలజీలో నాకిష్టమైన 'మనస్తత్వ శాస్త్రం' ఇలాంటి చిన్న చిన్న ఆనందాల్ని అధిగమించేలా చేసి నా భవిష్యత్తునే పూర్తిగా మార్చివేసింది.

అయితే జీవితపు సగభాగంలో, ఓ సాయం సమయాన అనూహ్యమైన రీతిలో అతడు మళ్ళీ నాకు తారసపడతాడని నేను ఊహించనైనా ఊహించలేకపోయాను.

★ ★ ★

ఛటర్జీని నేను మొదటి చూపులోనే యిష్టపడ్డాను. అతడికి అందం, చదువు, తెలివితేటలు, డబ్బూ అన్నీ ఉన్నాయి. వీటన్నిటి కంటే ముఖ్యంగా అతడు ఫుట్‌బాల్ ఆటగాడు కూడా. ఈ అయిదింట్లో రెండు చాలనుకుంటాను అమ్మాయిలు అతడి స్నేహం కోరుకోవటానికి. అందుకే క్లాసులో అమ్మాయిలందరూ అతడి చుట్టూ చేరేవాళ్లు. నేనూ అతడి కంపెనీ అంటే ఇష్టపడేదాన్ని. అతడు కూడా మా పట్ల ఏవిధమైన చొరవా తీసుకునేవాడు కాదు. అమ్మాయిలందరం ఒకరిపట్ల ఇంకొకరం మనసులో అసూయపడుతూనే అతడితో స్నేహంగా ఉండేవాళ్ళం.

ఛటర్జీ పూర్వీకులది వంగదేశం. వాళ్ల తాతలు స్వతంత్రపోరాటంలో పాల్గొని గాంధీతోపాటు ఎన్నో సార్లు జైలుకెళ్లి వచ్చారట. దేశానికి వాళ్లు చేసిన సేవలకుగానూ అప్పట్లో భారతప్రభుత్వం రైల్వేలో ఉద్యోగమిచ్చింది. ఆంధ్రదేశంలో ప్లాటు ఇచ్చింది. మొదటి రెండు తరాలూ ఉద్యోగం చేసినా మూడోతరం వ్యాపారం ప్రారంభించింది. ఎన్నో కోట్ల ఆస్తి వున్నా అతడు చాలా సింపుల్‌గా, చలాకీగా వుండేవాడు. మిగతా వాళ్ళ సంగతేమోగానీ నేను మాత్రం అతని పెదాలపై చెరగని చిరునవ్వును చూసి అతడి కంపెనీని యిష్టపడేదాన్ని.

ఆ సమయంలోనే మనుషుల మనస్తత్వం మీదా, మానవసంబంధాల మీదా పుస్తకం ఒకటి చదివాను. ఎమ్మే సైకాలజీ మాది. చివరి సంవత్సరం చదువుతున్నాం. ఆ పుస్తకం చదవగానే నా మెదడు పొరలు విచ్చుకున్నట్టనిపించింది. సాహిత్యానికి సామాజికపరమైన బాధ్యత ఎంతవుందో నాకు తెలీదుగానీ చదివే వ్యక్తి మీదా, వారి వ్యక్తిత్వం మీదా దాని ప్రభావం

## రియా భయాలు

**మీకేమంటే భయం అని అడిగితే తారలంతా తమకి ఫలానా వస్తువునో, జంతువునో చూస్తే భయం అని భయం భయంగా చెప్తారు. రియా సేన్‌ని ఈ విషయమై అడిగితే 'నాకు బొద్దింకలంటే భయం. అవి నన్నేదే చేసేస్తాయని కాదు. వాటిని చూస్తే నాకు ఎక్కడలేని ఎలర్జీ వచ్చి మూడ్ ఆఫ్ అయిపోతుంది. నేనోసారి ఇంట్లో వుండగా ఎక్కడి నుంచో కొన్ని బొద్దింకలొచ్చి నా కాలిని చుట్టేసాయి. వాటిని చూడగానే నాకెంతో భయమేసింది' అంటూ తన భయం గురించి చెప్పింది. 'నీవు నటించే సినిమాల్లో ఇలాంటి సీన్ ఒకటి ఉంటే ఏం చేస్తావు?' అని అడిగితే మాత్రం 'అమ్మో...నా వల్లకాదని చెప్పేస్తాను' అంటోంది రియా.**



చూపించకపోతే అది వృధా.

ఆ పుస్తకంలోని ఒక వాక్యం నన్ను అమితంగా ఆకట్టుకుంది. 'ఒక అమ్మాయికి ఒక అబ్బాయికి మధ్య స్నేహం ఉన్నప్పుడు ఆ అబ్బాయికి మరొక అమ్మాయితో కూడా అలాటి స్నేహమే ఉందని తెలిసి ఆ మొదటి అమ్మాయి ఏ విధమైన ఈర్ష్య పడకపోతే అది స్వచ్ఛమైన స్నేహం' అట.

ఛటర్జీ కంపెనీలో ఉన్న మా అందరికీ ఒకరిమీద మరొకరికి అసూయ ఉంది కాబట్టి, అది స్వచ్ఛమైన స్నేహం కాదని ఎపుడయితే నాకు తెలిసిందో అపుడు నేనా వలయం నుంచి బయటపడ్డాను. అలా బయటపడటం వల్ల మానవ సంబంధాల మీద, మనుషుల మనస్తత్వాల మీద మరిన్ని పుస్తకాలు చదివే వీలు నాకు కలిగింది.

అప్పటివరకూ నేను ప్రయాణిస్తున్న మార్గం సరైనదే ననుకుంటున్న నాకు వెళ్లాల్సిన దారేమిటో స్పష్టంగా తెలిసింది. మనం ఉండే స్టేజికంటే ఒక మెట్టు పైకెక్కి ఎలా ఆలోచించాలో, అలా ఆలోచించటం వల్ల ఫలితాలెలా ఉంటాయో కూడా తెలిసింది. 'ఒక సమస్యకు ఒకే పరిష్కారం' అనే సిద్ధాంతం ఎక్కడా లేదు. అది మనుషుల రకరకాల స్థాయీ భావాల్ని బట్టి ఉంటుందని తెలుసుకున్నాను. 'ఇదింతే' 'నేనిలాగే ఉంటాను' అనే వాళ్లంటే నాకు జాలి కలిగేది. ఎందుకంటే ప్రపంచంలో 'ఇదింతే' అనేది ఏదీ లేదు. ఎప్పుడయినా సరే మనం దేన్నయినా ఎలాగయినా మార్చుకోవచ్చు. ఓ రోజు క్లాసులో లెక్చరర్ మనస్తత్వాల మీద నా అభిప్రాయాన్ని చెప్పమన్నారు. నాకు ఆ సబ్జెక్టు మీద ఉన్న ఉత్సాహం అతడికి తెలుసు.

'మనుషుల మనస్తత్వం పాదరసం లాంటిది' అన్నాను లేచినిలబడి. క్లాసంతా గొల్లుమని నవ్వింది. నామీద ఉన్న సదభిప్రాయంతో లెక్చరర్ నవ్వలేదు.

నేను చెప్పాను. ''మనుషులు తమ అవసరాల్ని బట్టి, అవకాశాల్నిబట్టి తమ యిష్టాల్నీ ప్రిన్సిపుల్స్‌నీ నిర్మించుకుంటారు. పదహారేళ్ల వయసులో ఒకర్ని ప్రేమించి 'అతడు లేకపోతే నేను బ్రతకలేను' అనుకున్న అమ్మాయే ఇంకొకరిని పెళ్ళిచేసుకుని (ముప్పై రెండేళ్ల వయసులో) 'నేను చాలా హేపీగా ఉన్నాను' అనుకుంటుంది. తన దగ్గర డబ్బు లేనప్పుడు ఒక విధంగా ఆలోచించిన వ్యక్తి తన దగ్గరా అవి సమకూరడం మొదలుపెట్టాక ఇంకో విధంగా ఆలోచిస్తాడు. తనో అమ్మాయిని ప్రేమిస్తే తమది 'పవిత్రప్రేమ' అనుకునే వ్యక్తి పార్కులో ప్రేమజంటని చూసి సమాజం చెడిపోయిందనుకుంటాడు. నైతిక విలువలు, సిద్ధాంతాలూ...వీటికి ఒక 'ఇంట్రెన్సిక్ వాల్యూ' అంటూ ఏమీ లేదు. ఉండవుకూడా. ఎవరికి కన్వీనియంట్‌గా వాళ్లు వీటిని నిర్మించుకుంటారు''

ఓ నిట్టూర్పు విడిచి మళ్ళీ చెప్పాను.

''ఫ్రాయిడ్ చెప్పినట్టు మనిషిలో హిపోక్రసీ ఉంటుంది. సమాజానికి ఆమోదమైన పనులు చేస్తూ తనకూ అవే నచ్చినట్లుగా నటిస్తూ నిజంగా తనకు నచ్చిన వాటిని దొంగచాటుగా ఆచరిస్తుంటాడు మనిషి. ఎపుడయితే తను చెప్పే వాటికి, చేసే వాటికి పొంతన కుదరదో అపుడు ముసుగు అవసరమవుతుంది. కొన్నాళ్ళు అలా వ్యక్తిత్వాన్ని చంపుకుని ముసుగుతో జీవించాక దాంట్లో ఉన్న విసుగు తెలుస్తుంది. ఒక వయసులో ఒక విషయం పట్ల ఎంతో ఉన్నతంగా అన్పించిన మన అభిప్రాయాలూ, భావాలు కాలం గడుస్తున్నకొద్దీ మనకే నవ్వు తెప్పించేవిగా అన్పించొచ్చు. అందుకే మనుషుల మనస్తత్వం పాదరసం లాంటిది''


నేను చెప్పడం ముగించాను. క్లాసంతా మౌనంగా ఉండిపోయింది. లెక్చరర్ అభినందిస్తున్నట్టు చూశాడు.

ఆ సాయంత్రం ఛటర్జీ నుంచి నాకు ప్రేమలేఖ వచ్చింది.

★ ★ ★

ఛటర్జీ నుంచి నాకు ప్రేమలేఖ వచ్చిన తర్వాత ఒక


Advertisement



రోజు సాయంకాలం మేమిద్దరం బీచ్‌లో కలుసుకున్నాం. తన కంపెనీలోంచి నేను బయటికి రావటం గమనించాడట కానీ కారణం తెలీదట. నేను లేని వెలితి ఫీలయ్యాకగానీ తెలీలేదట- తను నన్ను ప్రేమిస్తున్నానని.

అతడు చెబుతుంటే నాకెంతో గర్వంగా అనిపించింది. మా ప్రేమ విషయం తెలిసి మిగతా అమ్మాయిలు అతడికి దూరం జరిగారు. యూనివర్శిటీ చదువు ముగిశాక మా ప్రేమ విషయం మా పెద్దలకు చెప్పి మా వివాహానికి వాళ్లను ఒప్పించాం.

★ ★ ★

## వి'చిత్రం'

**ఇషా డియోల్ ఇప్పుడు వార్తల్లో హీరోయిన్ అయింది. సంజయ్‌లీలా భన్సాలీ కొత్త చిత్రం 'బాజీరావ్ మస్తానీ'లో హీరోయిన్‌గా నటిస్తున్న రాణీకి కాల్షీట్స్ ప్రాబ్లెం రావడంతో అదృష్టం ఇషా తలుపుతట్టింది. రాణీ బదులు ఆ చిత్రంలో నటిస్తానని భన్సాలీని ఒప్పించిన ఇషా అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. అయితే ఈ సంగతిని పరిశ్రమవర్గాలు ఇంకా ధృవీకరించాల్సి ఉంది. రాణీకి ముందు కరీనా ఈ పాత్రని పోషించాల్సి ఉంది. కాగా ఇప్పుడు రాణీ స్థానంలో ఇషా తెరమీదికి వచ్చింది. ఈ చిత్రంలో ఇంకా ఎలాంటి మార్పులు రానున్నాయో వేచి చూద్దాం.**

''ఏమిటి నీ సమస్య?''

''చాలా పెద్ద సమస్యే. జీవితంలో ఇలాటి కష్టాలు కూడా వస్తాయా? అన్పిస్తుంది'' అంది పవిత్ర.

పవిత్ర నా స్నేహితురాలు. డిగ్రీ నుంచీ మేమిద్దరం చాలా క్లోజ్. ఓ విధంగా చెప్పాలంటే ఛటర్జీ గురించి మా యింట్లో చెప్పి ఒప్పించటానికి అది కూడా చాలా సహాయపడింది. దానికి ఎం.ఏ. ఫైనలియర్లో ఉన్నప్పుడు పెళ్లయింది. భర్తది ఏదో కంపెనీలో ఎగ్జిక్యూటివ్ జాబే. నా పెళ్లిలో కలిసినప్పుడు తన వైవాహిక జీవితం బాగానే ఉందని చెప్పింది. ఇప్పుడేమో ఇలా అంటుంది.

''అంత పెద్ద సమస్యలు నీకేమొచ్చాయి పవిత్రా?'' నిజంగా దాని సమస్యేమిటో తెలుసుకుందామని అడిగాను.

''నీకు తెలుసు కదా. డిగ్రీలో ఉన్నప్పుడు మనం రెండో బెంచీలో కూర్చునే వాళ్లం. సురేష్ అని ఒకతను మన వెనకాలే కూర్చునేవాడు. ఎపుడూ మౌనంగా మనవైపు ఆరాధనగా చూస్తుండేవాడు. గుర్తుందా?'' ఆగింది.

గుర్తులేదు. ''అయితే ఏమిటి?''

''క్లాసులో నేను లెక్చరర్‌ను చూస్తుంటే అతడు నన్ను చూస్తూ కూర్చునేవాడట. ఈ విషయం నాకూ నిదానంగా తెలిసింది. మొదట్లో ఇదంతా నాకూ నచ్చేది కాదు. కానీ కొన్నాళ్లకు నేను కూడా అతడికి దగ్గరయ్యాను. రెండు మూడుసార్లు కలుసుని మాట్లాడుకున్నాం కూడా''

''ఏమని?''

''అలా కలుసుకున్నప్పుడు అతడు నా చేతిమీద ముద్దుపెట్టుకునేవాడు తప్ప ఇక ఎలాంటి చొరవా ప్రదర్శించేవాడు కాదు. అంత మంచివాడు. నన్ను లాలించేవాడు. నాకు ధైర్యం చెప్పేవాడు.



నాకోసం ఏమయినా చేస్తాననేవాడు. కానీ ప్రపంచం ఏ కాలంలో మాత్రం పవిత్ర ప్రేమికుల్ని సరిగా అర్థం చేసుకుందని? అతడిది మన కులం కాదు. దానికి తోడు ఆర్థికంగా ఏమీలేని కుటుంబం. డిగ్రీ తర్వాత చదువు మానేసి బ్యాంకు టెస్టులు రాసుకుంటూ సెలక్టయ్యాడుట''

''అతడి గురించిన వివరాలు నీకెలా తెలుస్తున్నాయ్. విడిపోయినప్పటి నుంచి అతడి గురించి ఎంక్వయిరీ చేస్తున్నావా?''

''కాదు. మొన్నోరోజు బ్యాంకుకెళితే అక్కడ కనపడ్డాడు. ఇక్కడికి ట్రాన్స్‌ఫరయ్యి వారం రోజులయిందట. చాలా రోజులయింది కదా కలుసుకుని ఇద్దరం కాఫీ బార్‌కెళ్లి చాలాసేపు మాట్లాడుకున్నాం. అప్పుడు చెప్పాడు ఇవన్నీ.''

''అవునా! ఇంకా ఏమేం చెప్పాడు పవిత్రా?'' కాస్త అమాయకత్వం నటిస్తూ అన్నాను.

''అప్పట్లో నాకోసం చాలారోజులు ఒంటరిగా కూర్చుని ఏడ్చాడని, తిరిగి నేను కనిపించడం వల్ల జీవితంలో కోల్పోయింది మళ్లీ దొరికినట్లుగా అన్పిస్తుందని వారానికొకసారయినా ఇలా వచ్చి సంతోషపెడుతూ ఉండమని చెప్పాడు. నేనతడికి ధైర్యం చెప్పి నా భర్తకు తెలియకూడదు కాబట్టి వారానికొకసారి మాత్రమే వస్తానని ప్రామిస్ కూడా చేయించుకున్నాను.''

చివరగా అది చెప్పిన మాట విని నాకు చాలా కోపం వచ్చింది. అది అమాయకత్వమో, జాణతనమో నాకైతే అర్థం కాలేదు.

''అసలింతకీ నీ సమస్యేంటి?''

''నిన్న కలుసుకున్నప్పుడు జీవితంలో మనిద్దరం చాలా మిస్సయ్యామని, తిరిగి దాన్ని పొందుదామని చెయ్యిపట్టుకుని నన్ను దగ్గరకి తీసుకున్నాడు. ముద్దు పెట్టుకోబోతుంటే 'ప్లీజ్ ఇప్పుడొద్దు' అన్నాను. పాపం చాలా హర్టయినట్లున్నాడు. చాలాసేపు నాతో ఏమీ మాట్లాడలేదు. అతణ్ణి చూస్తే నాకు జాలేసింది. ఇలాటివన్నీ ఈసారి కలుసుకున్నప్పుడేనని అతడిని ఒప్పించి ఇంటికి వచ్చాను''

క్షణంసేపు చేష్టలుడిగిపోయాను. మనిషి ఆత్మవంచన చేసుకోవడం మొదలుపెడితే తనవైపు వాదనను ఎంత బలంగా నిర్మించుకుంటాడో పవిత్రే ప్రత్యక్ష ఉదాహరణ.

''సాయంత్రం ఆఫీసునుంచి వచ్చిన నా భర్తకు కాఫీ కలిపి ఇస్తున్నప్పుడు చాలా గిల్టీగా అన్పించింది. అతడి మొహం వైపు సూటిగా కూడా చూడలేకపోయాను. రోజులా మనసువిప్పి మాట్లాడలేకపోయాను. ఆ రాత్రి నామీద చెయ్యేస్తే వద్దని వారించాను. అతడు ఆగిపోయాడు. నేను చేస్తున్నది తప్పో కాదోనని ఆ రాత్రి చాలాసేపు ఆలోచించాను. కాసేపు

అవునని కాసేపు కాదనీ అన్పిస్తుంది. వీటన్నిటికంటే ముఖ్యంగా, ఈసారి కలుసుకున్నప్పుడు అతడు బలవంతం చేస్తే నాకేం చేయాలో తోచడం లేదు''.

నేనన్నాను. ''మొదట్నుంచీ నిన్ను నువ్వే ఆత్మవంచన చేసుకుంటున్నావనిపిస్తుంది. కాసేపు పవిత్రమైన ప్రేమంటావ్. ఇంకాసేపు నా భర్తకు తెలిసిపోతుందే మోనంటావ్. నీ ప్రాబ్లమేంటి అసలు? అతడిని ఎలా వదిలించుకోవాలనా లేక నీ భర్తకు తెలియకుండా వెళ్లి వస్తుండటం ఎలా అనా?''

అది సమాధానం చెప్పలేదు.

''చూడూ పద్దెనిమిదేళ్ల వయసులో మనం అనుకునే ప్రేమ నిజమైంది కాదు. అది ఆకర్షణ, అవకాశం. అంతే.

ఒక స్త్రీ ఒక పురుషుడు కలిసినప్పుడు ఆ వయసులో జనించే రకరకాల రసాయనాలవల్ల కలిగే ఒక ఫీలింగ్ అది. కొన్నాళ్లు ఉంటుంది. తర్వాత తగ్గిపోతుంది.

నీ విషయంలో కూడా జరిగిందదే. మొదటిసారి కలిసినపుడు నీ జీవితం హేపీగా ఉందన్నావ్ అంటే ఆ హార్మోన్ల ప్రభావం అప్పటికి తగ్గింది. నీ పాత ప్రేమికుడు నీకు మళ్లీ కన్పించి శారీరకంగా, మానసికంగా నిన్ను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. నీ నుంచి వీలయినంత వరకూ దండుకోవాలని చూస్తున్నాడు. ఇదేమీ తెలీని నువ్వు 'పవిత్రప్రేమ' అనుకుంటూ నిదానంగా అతడికి సరెండర్ అవుతూ ఆత్మవంచన చేసుకోవడం అలవాటు చేసుకుంటున్నావ్.

## గోవిందా కవితా ప్రస్థానం

**మంచి హ్యూమర్ ఉన్న నటుడు గోవిందా. 'సృజనాత్మకత, మంచి హాస్యప్రియత్వం ఉన్న కవితలు రాయాలని నేను చిన్నప్పుడే అనుకునేవాడిని. 14 ఏళ్ళ వయసులో అలా కవితలు రాయడం ప్రారంభించాను. ఇప్పటికి నేను రాసిన కవితల సంఖ్య 300. ఎప్పుడైనా కాలక్షేపం కోసం ఈ కవితలు చదువుతూ ఉంటాను. నా భార్య సునీతకి నా కవితలంటే చాలా ఇష్టం' అంటూ తన కవితా ప్రస్థానం గురించి చిన్న లెక్చర్ ఇచ్చాడు గోవిందా.**

ఇప్పుడైతే వారానికొకసారే వెళ్తున్నావు కాబట్టి నీ భర్తకు దొరికే ఛాన్సు తక్కువ. ఇంకో పదిరోజుల తర్వాత ఈ వ్యవహారం ఇంకాస్త ముదిరి అతడు రోజూ రమ్మంటే, ఆ థ్రిల్‌ని అనుభవిద్దామని నీకు రోజూ వెళ్లాలనిపిస్తే..వెళ్లాల్సివస్తే మీ ఇద్దరి చాటుమాటు వ్యవహారం నీ భర్తకు తెలిసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ అలా తెలిసిందే అనుకో దానికేం జవాబు చెబుతావ్!

పెళ్లవకముందే సామాజిక కట్టుబాట్లు, భయాలు, పవిత్రత..ఉంటాయి. పెళ్లయ్యాక వీటి గురించి అంతగా భయపడాల్సిన అవసరం ఉండదు. ఇటువంటి తాత్కాలిక ఆనందాలు ఇచ్చినంత 'కిక్' మనిషికి మరెందులోనూ దొరకదు.

దురదృష్టవశాత్తూ చాలామంది మనుషులు ఇదంతా నిజమేనని నమ్మి వైవాహికేతర సంబంధాలు కూడా జీవితంలో ఒక భాగంగా భావిస్తూ కంటిన్యూ చేస్తుంటారు.

విటమిన్ల కంటే మసాలాలు ఎక్కువ రుచికరం కదా?

అయితే ఇవన్నీ నీ కోణంలోంచే. వీటన్నిటికంటే ముఖ్యమైంది మరొకటుంది. అది- నీ భర్త కోణంలోంచి.

పెళ్లయ్యాక ప్రతి భర్తా తన భార్యతో కొంతకాలం ఆనందంగా గడుపుతాడు. ఆ తర్వాత బయట అతడి ప్రపంచం విస్తరిస్తూ ఉంటుంది. డబ్బు, స్నేహితులు... వీటిపట్ల ఎక్కువ ఆకర్షితుడవుతాడు. ఆ సమయంలో ప్రేమతో, ఆప్యాయతతో 'భర్త'ను హోల్డ్ చేసుకోగలగాలి. అలా చేసుకోలేకపోయిన రోజు తన పనులన్నీ ముగించుకుని అతడు రాత్రి ఏ ఒంటిగంటకో, రెండు గంటలకో ఇంటికి రావడం మొదలుపెడతాడు. అలా జరిగిందే అనుకో- శతకోటి అసంతృప్తి జీవితాల్లో నీదీ ఒకటవుతుంది.''

నేను చెప్పడం ముగించాను.

దాని ముఖంలో పశ్చాత్తాప ఛాయలు చూసి చివరగా నేనన్నాను.

''ఆలోచించుకో. మార్షల్ థియరీలో లాగా రోజుకి ప్రియుడిచ్చే గంట సేపు థ్రిల్ కావాలా? లేక భర్త దగ్గరుంటే జీవితాంతమూ వచ్చే సెక్యూర్డ్ లైఫ్ కావాలా?''

★ ★ ★



''అప్పట్లో ఏ ధైర్యంతో నేనామాట అన్నానో తల్చుకుంటే ఇప్పటికీ నాకు నవ్వొస్తుంటుంది'' అన్నాడు కార్తికేయ.

''సారీ! మిమ్మల్ని చాలా హర్ట్ చేశాను'' సిన్సియర్‌గా బాధపడుతూ అన్నాను.

''అలా హర్ట్ చేయడమే మంచిదయింది. అందుకు నేను మీకు థాంక్స్ కూడా చెప్పుకోవాలి. లేదంటే ఇప్పటిలా ఉండేవాణ్ణి కానేమో''

''నేను కూడా మీకు థాంక్స్ చెప్పుకోవాలి. ఆ సంఘటన తర్వాత నేనెపుడూ తప్పటడుగు వేసే పరిస్థితి కల్పించుకోలేదు'' అన్నాను.

అతడు నవ్వాడు. నేనూ నా భర్తా శ్రుతి కలిపాం.

దాదాపు పాతిక సంవత్సరాల క్రి[illegible] ఇంటర్‌లో ఉన్నప్పుడు నన్ను ప్రేమిస్తున్నానని, [illegible] కూడా చేసుకుంటానని చెప్పిన వ్యక్తి కార్తికేయ. [illegible]నీరింగ్ పూర్తి చేసి, ఎంబీఏ మార్కెటింగ్ చేసి [illegible] వేల కోట్ల టర్నోవర్ గల ఓ కంపెనీ మార్కెటింగ్ మానేజరుగా పనిచేస్తున్నాడు.

పెయింటింగ్ అతడి హాబీనట. రాష్ట్రంలోనే అతి పెద్దదయిన ఓ ప్రైవేటు ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో అతడికి ప్రథమ బహుమతి వచ్చింది. ప్రైజ్ డిస్ట్రిబ్యూటర్‌గా నన్ను ఆహ్వానించారు.

అతడిని చూసి మొదట్లో ఆశ్చర్యపడినా తర్వాత ఇద్దరం మనస్ఫూర్తిగా నవ్వేసుకున్నాం. ఆ రాత్రి నా భర్తకు ఈ విషమంతా చెప్పాను.

నా భర్తను ఒప్పించి ఈరోజు వాళ్ల కుటుంబాన్ని మా ఇంటికి ఆహ్వానించాము. నా భర్త ఛటర్జీ మమ్మల్నిద్దరినీ అభినందించాడు కూడా!

ఆ సాయంత్రం మా ఆతిధ్యం స్వీకరించి వాళ్లు వెళ్లిపోతుంటే- నాకు సంతోషంగా అనిపించింది. గర్వంగా కూడా అనిపించింది.

అతణ్ణి చూసి మనసులోనే అనుకున్నాను.

'ఏదయినా సరే మన ఆలోచనా విధానంలో వుంది. తప్పుచేసి థ్రిల్ అనుభవిస్తుంటే ఆ హెలూసినేషన్ (భ్రాంతి) నుంచి బయటపడడం చాలా కష్టం. వీళ్లంతా తమ అపజయాలకి ఇతరుల్ని బాధ్యులుగా చేస్తారు. ఎవరయితే ఇలాంటి చిన్న చిన్న థ్రిల్స్‌నీ కోరికల్నీ జయించి నిరంతరం సరైన దృక్పథంలో కొనసాగుతుంటారో వాళ్లు గొప్ప వాళ్లవుతారు. పేరుకోసం వాళ్లు ప్రాకులాడరు. సమాజమే వాళ్లను గుర్తిస్తుంది'

-కార్తికేయలాగా!

-నాలాగా! అంటే-

మిసెస్ సుమిత్రా ఛటర్జీ, సైకియాట్రిస్ట్ లాగా!

ట్రస్టీ ఆఫ్ 'సుమిత్రా హోమ్' ఫర్ మెంటల్లీ రిటార్టెడ్ లాగా!

అప్పుడు చరిత్రపుటల్లో మనకోసం ఓ పేజీ కేటాయించబడి ఉంటుంది.

☆